స్కెచ్

# లవంగాల పిల్ల

"రమణశ్రీ"

ఏ లవంగాలపిల్ల నా హృదయాన్ని జోకొట్టి, ఊకొట్టి లాలించి పాలించి వాక్కాయల దండ చిహ్నంగా వెళ్ళిపోయిందో, ఆ అమ్మాయే పునఃసాక్షాత్కరించింది. మళ్ళీ అదే ఆకారం! అయితే, ఈసారి చెవుల్లో లవంగాలు లేవు! బంగారు శంఖాలు సౌందర్య శంఖాలు ఊదుతూ, ఊల్లోక సౌందర్యశ్రీలని ఆ అమ్మాయిమీద దోసిళ్లతో వర్షిస్తూ చెవుల్ని అలంకరించి వున్నయ్. నా మనస్సులో ప్రేమాభిమానాలకి, ప్రతినిధిగా స్వర్ణనిధిగా నిలబడి, నవ్వించి కవ్వించి హృదయనిధుల్ని చిట్టి చేతుల్తో కొల్లగొట్టి దోచుకొంటూ హర్షవర్షావదాకాశాల కనులనుల్లో దాచుకొంటూ జుగుప్సాకరమైన ప్రపంచానికి సహానశ్రీగా నా దృక్కోణంలో ప్రతిబింబించింది!

ఆ చిట్టితల్లిని చూడగానే నా గుండెలో మానని గాయాల చుట్టూ అమృతహస్త స్పర్శలు సోకుతూ నిమురుతూన్నట్టుంటుంది! తలపు వేడి చల్లారుతూన్నట్టుంటుంది! చల్లని కావ్యం జల ఊరుతూన్నట్టు హాయి స్పందిస్తుంది—

ఏం పనిమీద వెళ్ళానో, అక్కడ మళ్లీ దర్శనమిస్తుందని, నాకేం తెలుసు? తిరిగి సుకృతజన్మమెత్తినట్టు నా ఊహ ఊహించడానికి సహితం పొరబడ్డం లేదు. ఇదిపూర్వజన్మ సంచితమేమో?... ఈ అంతస్సంబంధ బాంధవాన్ని ఏ మహా శాస్త్రజ్ఞుడైనా నిర్ధారించి చెప్పగలడనుకుంటాను!

ఈసారి, ఆ అమ్మాయివెంట ఓ చల్లని తల్లి కూడా గాబోలు ఉంది!

నన్ను చూడగానే, ఆ అమ్మాయి నిర్లిప్తంగా, ఒక చూపు తూపులా విసిరి, కళ్ళు కిందికి దించుకొని, తన ఆటపాటల్లో నిమగ్నమైంది! నేనాశ్చర్యపడినా మరింత ముభావంగా కూలబడిపోయాను, నా ఆలోచనల్ని ఆ వాతావరణంలోకి పారిస్తూ... నన్ను పల్లెత్తి పలకరించలేదు! 'ఎప్పుడొచ్చావూ?' అని పృచ్ఛించలేదు!...నామీద ఎలాంటి భావాల సృష్టి వేదనతో బాధపడుతోందో, నేను లీలగా ఊహించసాగాను, పరిసరాల్ని పరిశీలిస్తూ...

ఉండి, ఉండి నేనే, "నా మెడలో మరో వాక్కాయలదండ వేస్తావా?" అన్నాను. నా పలుకులు ఆ లవంగాలపిల్ల చెవుల్ని దూసుకుని, ఏ అంతః చైతన్యలోకాల తలుపులు తెరచే, ఏతలపులతో నింపాయో, మనోభావనల్ని రేకెత్తించాయోగాని-నేత్రాకాశాల్ని మబ్బుల్తో నింపింది. పెదవుల్ని చిట్టిచేతుల్తో గట్టిగా మూసుకుంటూ కొంటెగా నవ్వింది. ఆ నవ్వుని అర్థంచేసుకుని జీర్ణించుకోలేక, నేనూ వెలిగక్కేశాను అలాంటి ధోరణిలోనే!

"అలా అలా ముసిముసినవ్వులేగాని...ముందుకొచ్చి, పలకరించలేవూ?"

నేను కసిరినట్టు, మాటల్ని విసిరినట్టు వినిపించిందేమో...? వెనక్కి తిరిగి—

"ఛీ...పో... నీతో మాతలాడను" అంది. అందులో అధికారిణికుండే నిర్లక్ష్యం స్పష్టంగా గోచరించింది.

"పోనీ, నాతో మాటాడకపోతే, మరీమంచిది. ఐతే— ఆవేళ మెళ్లో దండవేసి ఎందుకు పారిపోయావ్?" అన్నాను కుహనాకోపం నటిస్తూ-(శరత్ బాబు గానా వెయ్యమనలేదుగదా?) ప్రేమలూ, మమకారాలూ, అభిమానాలూ కాయకాయగా గుచ్చివేసిన ఆ దండతోనే, పచ్చివాక్కాయలతోనే...మనకి పదివేలరూపాయల పెళ్ళయిపోయిందంటావా చిట్టితల్లీ?...ఏమో...నీ ఊహలెలావున్నాయో? నాకేం తెలుస్తయ్?...

పైసన్న ముక్కలు విని ముఖం కిందికిదించింది. కళ్లు లోపలికి వంచింది. రెండునిమిషాలు జవాబు కోసం ఆగాను. పైకి తెల్లగా ముఖమెత్తింది. వెలవెలబోతూన్న వేకువలా అనిపించింది. కళ్లు కలలకలతల్లోంచి మేలుకున్నట్టున్నాయి. నా

నటువాణోపాగ్ని శకలం, ఆ కళ్ళల్లో గడ్డకట్టిన ఏ హృదయాన్ని కరిగించిందో, సన్నగా ఏడవడం మొదలు పెట్టింది. గొంతులో ఏడుపు తీపిగా సాగిపోతోంది. మధ్యమధ్య వెక్కుతూ, గజ్జెలు కదలించిన నృత్యంలా వుంది.

అమ్మాయి ఏడుస్తోంటే ఆశ్చర్యంగానవ్వాను. అందులో దహనశక్తిగల దుఃఖకీలకి ఆంతర్య మేమిటో నా కవగాహన కాలేదు.

నేనుతబ్బిబ్బై, మాట్లాడలేక చూస్తున్నాను.

ఆ అమ్మాయి తల్లిగాబోలు బయటికొచ్చి తొంగిచూసింది. నన్ను చూసి, వింతగానవ్వుతూ "మీరా...? ఎప్పుడూవస్త?" అంది.

గతుక్కుమన్న గుండె కుదుట పడింది. నా సమాధానం నేను సావధానంగా వినిపించాను.

అమ్మాయి దగ్గరికొచ్చి "ఏంతల్లీ ఏడుస్తున్నావే? ఎవరేమన్నారని? అన్నవారిని కొడదాం లే!" అంటూ బుజ్జగించింది. ఆ బుజ్జగించడాని కుప యోగించిన తెలుగుతల్లి పదాలు నన్ను పరవశ పరచి, చిట్టి బాబుకి మళ్లే జోకొట్టాయి.

"నేనేం అనలేదే! ఊరికే ఏడుస్తోంది!" నాపైకి రాబోయే నిందల్ని తొలగించుకోవాలని ముందే అన్నాను.

"ఔనండి. అదెప్పుడూ అంతే! ఎవరన్నా కాని మాటంటే దాని కన్నీళ్లాగవు...మాకైనా అదే తత్త్వం చూపుతుంది. మళ్ళీ నిమిషానికి పక పకలాడుతూ కలిసిపోతుంది! ఏపని చెప్పినా ముద్దుగాచేసి పెడుతుంది" అంది ఆ చల్లనితల్లి, మల్లిమొగ్గలాంటి పిల్లని చేతికెత్తుకొని ఏడవకేడవ కని పదే బుజ్జగించింది. "ఎందుకే వెధవముండా ఏడుపు" అని భయంచెప్పి గర్జించలేదు. కఠినంగా మొట్టలేదు విసుగ్గా కొట్టలేదు. నాలో సంభ్రమం తగ్గిపోయింది ఇంక ఆ తల్లి చెయ్యి చేసుకుంటుం దేమోనన్న భయం మొదలంటూ వీగిపోయింది.

ఆ తల్లి భుజాలమీంచి జారుతూ, కేరుతూ నన్ను వెక్కిరిస్తూ లోపలి కెళ్ళిపోయింది. అప్పటి వాతావరణంమీద నా మెదడు పోదగటం మొదలుపెట్టింది. ఆ అమ్మాయి గుండె లోతుల్లో ఊహల తెరల్ని చించుకుంటూ పంచరంగుల దృశ్యాల్ని పర్యవేక్షిస్తున్నాను.

"ఓహో! ఎప్పుడొచ్చావు? క్షేమమా?"

వెంకటేశం బజార్నించి ఊడిపడ్డాడు గాబోలు, నా ఆలోచనలకి కళ్ళెం తగిలించాడు సామాన్య మైన పలకరింపు నవ్వు నవ్వుతూ...

"ఇప్పుడే, ఇప్పుడే" అన్నాను.

"ఎక్కడికి రంగశాయింటికేనా?" అందులో ఏదో ఆంతర్యం వున్నట్లు అడిగాడు వికటంగా నవ్వుతూ.

"ఔను! లేకపోతే సున్నకి సున్న, హాళ్ళకి హాళ్ళి మనపని. ఆ రంగశాయే వరదాయిగా, నా చదువులికి పెట్టుబడి పెట్టకపోతే, నీ ముందిలా నిలబడగలిగేవాణ్ణా?"

"పోసీలే అదృష్టవంతుడివి"—

ఉన్నమాటల్ని పూర్తిచేస్తోంటే, నేనెరిగిన లవంగాలపిల్ల- "బావా, బావా" అంటూ వెంక టేశం వళ్ళో వాలింది.

"ఇదిగో ఈ పిచ్చిపిల్లను చూశావా?... మా మరదలు...వట్టి పిచ్చిది...అంతా చిత్రవిచిత్రంగా చిత్రంగా నడుస్తూంటుంది దీని తతంగం...... మెదడికేమన్నా సంబంధించిందో ఏమో...? డాక్టరుకి చూపెట్టాలి."

నాకు నవ్వులో భయంకూడా దాపురించింది. ఆ అమ్మాయినిగురించి గుట్టుగా నా మానసంలో సాగిపోతోన్న కాపురం...నడి బజారు కెక్కి నట్టయింది.

"ఊహుఁహూఁ...అసలా పిల్లలాంటి చలాకీ అయిన దాన్నెక్కడా నేను చూడలేదు. వాళ్ళ హృదయాల్లో లోతులు నీకూనాకూ ఏం తెలుస్తాయ్? కావాలంటే ఆ అమ్మాయి భావి జీవితంలో సాధించబోయేవాటికి హామీ రాసిస్తాను. ఊరికే డాక్టరుకి చూపడానికి రోగమా ఏమన్నానా? తీరా డాక్టరు దగ్గరికి తీసికెళితే, ఉన్నవీ లేనివీ చెప్పి ఫీజులాగి, లేనిపోని రోగాలు కొని తెచ్చి పెడతాడు."

"ఉంటే అలా పరధ్యానంగా అలాగే కళ్లల్లో కళ్ళు పెట్టుకుని గంటలుగంటలు చూస్తుంది. ఏవో అర్థంకాని నవ్వులు నవ్వుతుంది. నీవేదో పెద్ద శాస్త్రజ్ఞుడిలా మాటాడుతావు—గాని ఏ ఎఫెక్టు వల్లనో ఇది డిఫెక్టే"—

లవంగాలపిల్ల చూస్తూ చూస్తూ ఒక్కసారి వెంకటేశం వడిలోంచి గెంతి, అతని ముహంలోకి రోషంగా చూస్తూ—

"నీకేళోగం... నీకేళోగం.... నాకేంలేదు...." అంది. ఈ మాటలు చాలు వెంకటేశం సందేహ నివృత్తికి.

వెంకటేశం తెల్లబోయి చూశాడు "హాసి నీ యిల్లు బంగారంగానూ-ఇంతదానివటే?" అంటూ.

"ఆ అమ్మాయికి లేనిపోనివి కల్పించి చెపుతున్నావు... అంతేగాని, అది భవిష్యత్తులో గొప్ప యోగ్యతేమో కూడా...! పరిశీలనాశక్తిలో అంతస్సులన్నీ ఆ పిల్లకే గోచరించి...ఏమో...? గొప్ప పేరు రాకూడదా?" కించిత్ రసోద్దీపనంగా ఉండేందుకు చిన్న ఆవేశం తెచ్చుకొని, అన్నాను.

"ఆc నీ మొహం" అని మూడుమాటల్లో నన్నోడించడానికి ప్రయత్నించాడు వెంకటేశం. కాని నేను ఓడిపోతాననే అవుకు నాకు ఏకోశాన మొలకెత్తలేదు. ఏ ఒక్క వ్యక్తిలోనైనా ఏదో చిత్రమైన గుణశక్తి లేకపోతే ఆకర్షించదని నాకు తెలుసు. అది అందచందాల్లోనైనా, ప్రత్యేకతలోనైనా ఉండితీరాలి.

నాకు దగ్గరగా వచ్చి నిలబడి వెంకటేశం ముఖంలో రహస్యాలు సమీక్షిస్తోన్నట్టు నించునుంది.

"ఏమే అలా చూస్తున్నావ్? ఈ రమణబావని పెళ్ళాడుతావేమిటే...? గొప్ప పేరులోకి తీసుకొస్తాడు నిన్ను..." అన్నాడు వ్యంగ్యంగా వాక్యాల్ని చిత్రిస్తూ. అంతకంటె ఏ లోతుకీ పోలేకపోయాడు వెంకటేశం, ఆ చూపులోంచి ప్రయాణంచేసి. అతనికయిన అర్థం అంతకంటె స్వచ్ఛంగాలేదు మెరుపులిన్నట్టుంది ఆ పిల్లకి.

నావైపు కళ్లని కదిలిస్తూ అందాల ఆకాశాల్ని మెదిలిస్తూ, "ఛుప్పనాతి...శ్చుప్పనాతి" అని అని వెంకటేశాన్ని ఉడికించసాగింది.

"బావని కొడదాంలే! నువ్వెళ్ళి ఆడుకో" అన్నాను. ఆ చిన్న పెదవులమీద ఎర్రగా రోషం వణికింది. ఆ పెదవులరాగంలో ప్రతీకారజ్వాల రేగింది. చూపుడువ్రేలితో, హెచ్చరికచేస్తూ, 'జాగ్రత్త' అన్నట్టు చేయి ఊగించింది. ఆవన్నీ ఎవరుచెప్పారు తనకి?...పువ్వుకి పరిమళించడం ఎవరునేర్పారు? వికసించడం ఎవరుచెప్పారు? ఎవరూ నేర్పరు. ఎవరూ చెప్పరు. ప్రకృతి సంసర్గమే అది. ఆంతర్యమే అది!

వెంకటేశానికి, నాకు తెలిసిన అర్థం ఆ అమ్మాయిలో అంతర్భావనల్ని చుంబించే సౌందర్యం విప్పిచెప్పడానికి పూనుకున్నాను. వెంకటేశం నా మాటల్ని దాటుకుంటూ, లోపలికి జారుకున్నాడు.

బాలారుణవర్ణ రంజతాలైన ఆ లేబుగ్గల నిగ్గుల్లో దోబూచులాడే నవ్వులపువ్వుల్ని నేనేరుకోసాగాను నా పెదవులలో — అర్థమైన అభిమాన ప్రేమలకి నిదర్శనంగా లేతచెక్కిళ్ళనీ, లేత పెదవుల్ని తడిపాను వాత్సల్యంతో... ఆ కళ్ళల్లో ఆకాశ లోకాలు తారకా లోకాలు సమున్నిలత్ శ్రీమంతంగా పొంగిపొరలుతున్నై. చిట్టి తలకట్టు నిమురుతూ మరింత దగ్గరికి లాక్కున్నా చిన్న ప్రమిదెలో పెద్ద జ్యోతి వెలిగించడానికి సాహసిస్తూ. ముఖంలో అందాల్ని పొరలు చించుతూ హృదయంతో చెలగాటమాడబోయాను.

"ఛీ ఎంగిలి" అంది చిట్టి చేతుల్తో నన్ను వారిస్తూ. కొసరికొసరి ముద్దాడగోరే పెదవుల కసితీరా నా మనసులో రేకెత్తే చెలిమికలిమికి సాక్షాత్కారంగా లవంగాలపిల్ల నా హృదయాన్ని మాత్రమే చుంబిస్తోంది!

---

## తమసోమా జ్యోతిర్గమయ

"సందేహాలు—సమాధానాలు" అనే శీర్షిక క్రింద "ప్రజావాణి" వారపత్రిక ఒక పాఠకుడి ప్రశ్నకు యిచ్చిన జవాబు:

ప్రశ్న: మనరాష్ట్రం ఏ రాష్ట్రముల జాబితాలోనిది?
స: మన ఆంధ్రరాష్ట్రం "బి" రాష్ట్రాలలో చేరుతుంది.